## సైకాలజీ 2

# అభ్యసనం

1. పరిసర అవసరాలను ఎదుర్కొనడానికి వీలుగా వ్యక్తిలో కలిగే ప్రతీ ప్రవర్తనా మార్పే అభ్యసనం అన్నవారు.

ఎ) బోజ్ బి) హిల్‌గార్డ్ సి) కింబ్లే డి) మర్ఫీ

2. థారన్‌డైక్ అభ్యసన సూత్రాలలో ముఖ్యమైనది

ఎ) ఫలిత సూత్రం బి) అభ్యాస సూత్రం సి) సంసిద్ధతా సూత్రం డి) అభ్యసన సూత్రం

3. పవన్ అనే విద్యార్థి పదవ తరగతిలో మంచి మార్కులతో పాసయ్యాడు తర్వాత ఇంటర్మీడియట్‌లో కనీసం మార్కులు సాధించలేక పోయాడు ఆ విద్యార్థి పై పని చేయని ప్రేరణ

ఎ) అంతరత ప్రేరణ బి) బహిర్గత ప్రేరణ సి) సాధన ప్రేరణ డి) ఉన్నత ప్రేరణ

4. అభ్యసనాన్ని ప్రభావితం చేసేకారకం

ఎ) అభ్యసనానికి సంబందించిన కారకాలు బి) అభ్యాసకునికి సంబందించిన కారకాలు

సి) పాఠశాల కారకాలు డి) పైవన్నీ

5. పాఠ్యాంశాన్ని, ఉదాహరణలు, సంఘటనల సహాయంతో బోధించడం

ఎ) సామీప్య నియమం బి) సాదృశ్య నియమం

సి) సంబంధిత నియమం డి) సారూప్య నియమం

6. పాఠశాల వదిలినపుడు అధిక సంఖ్యలోని పిల్లల్లో మన పిల్లల్ని సులభంగా గుర్తించడం ఏ ప్రత్యక్ష కారకం

ఎ) విచక్షణ బి) సాన్నిహిత్యం సి) అలవాటు డి) అభ్యసనం

7. ఎర్ర గులాబి చూడగానే చాచా నెహ్రూ గుర్తుకురావడం అనేది ఏ స్మృతి

ఎ) పునఃస్మరణ బి) పునరభ్యసనం సి) గుర్తింపు డి) సూక్ష్మీకృత సాంకేతల స్మృతి

8. రోడ్డు పై వెళ్తున్నపుడు ఎర్రలైటు వెలగగానే మనవాహనాన్ని ఆపుతాం. ఇది అభ్యసన సిద్ధాంతాలలో ఏ సిద్ధాంతానికి వర్తిస్తుంది.

ఎ) యత్న దోష సిద్ధాంతం బి) సాంకేతిక అభ్యసనం

సి) నిబంధన సిద్ధాంతం డి) అంతరదృష్టి సిద్ధాంతం

9. సురేష్ అనే విద్యార్థి తన చేతి రాతను అభ్యసనం ద్వార మెరుగుపర్చుకున్నాడు దీనిలో ఇమిడి ఉన్న అభ్యసనా సిద్ధాంతం

ఎ) నిబంధన బి) కార్య సాధక సి) యత్న – దోష డి) అంతర్ దృష్టి

10. ప్రవర్తనా మార్పులో తొలిసోపానం

ఎ) అనుకరణ　బి) ప్రగతిని రూపొందించడం　సి) గమ్యాన్ని రూపొందించడం
డి) పాత ప్రవర్తనను తొలగించడం

11. అభ్యసనానికి ఏది రాచబాట
ఎ) అభ్యాసం　బి) ప్రేరణ　సి) ఆచరణ　డి) పరిపక్వత

12. పలక మీద బలపంతో రాయడానికి కావలసిన చలన కౌశలం సుమారు ఎన్ని సంవత్సరాలు వయసప్పుడు వస్తుంది.
ఎ) 3 సం॥　బి) 2 సం॥　సి) 6 సం॥　డి) 5 సం॥

13. అభ్యసన రేఖ సాధరణంగా
ఎ) క్రమమైనది కాదు　బి) క్రమమైనది
సి) అధోముఖమైనది　డి) ఊర్ధ్వ ముఖమైనది

14. బోధనా యంత్రాన్ని తయారుచేసినది
ఎ) స్కిన్నర్　బి) థారన్‌డైక్　సి) పావ్‌లోవ్　డి) ప్రెస్సీ

15. భావన అనే విద్యార్థి గుడి గంటను, బడి గంటగా భావించి బడికి వెళ్ళడం శాస్త్రీయ నిబంధనలోని ఏ నియమం.
ఎ) విచక్షణ　బి) పునర్బలనం　సి) సామాన్యీకరణం　డి) అయత్న సిద్ధస్వాస్థం

16. పరీక్షలకు సన్నద్ధమయ్యే సురేష్ అనే విద్యార్థి కొంత సమయం తర్వాత అతని అభ్యసనంలో ఏ మాత్రం వేగాభివృద్ధి చూపించలేక పోయాడు ఈ స్థితి
ఎ) స్తబ్ధతస్థితి　బి) పీఠభూమి　సి) చంచల్యం　డి) ప్రారంభ స్ఫూర్తి

17. స్మృతి మొదటి సోపానం
ఎ) ధారణ　బి) విస్మృతి　సి) అభ్యసనం　డి) జ్ఞాపకం

18. పాఠ్య పుస్తకంలోని అభ్యాసాలు ఎవరి సిద్ధాంతం ఆధారంగా వివరించవచ్చు
ఎ) పావ్‌లోవ్　బి) థారన్ డైక్　సి) స్కిన్నర్　డి) కొహెలర్

19. స్మృతికి మనసులో ''లక్కముద్ర'' ఉందని తెలిపిన వారు
ఎ) అరిస్టాటిల్　బి) ప్లేటో　సి) ప్రోబెల్　డి) రూసో

20. తరగతి గదిలో ఉపాధ్యాయుడు విద్యార్థులలో మళ్ళీ మళ్ళీ అభ్యసనం చేయించినట్లయితే అతడు అవలంబించిన నియమం
ఎ) ప్రతి ఫల నియమం　బి) ఉపయోగనియమం
సి) నిరూపయోగనియమం　డి) సంసిద్ధతా నియమం

21. నిబంధనంలో ముఖ్యాంశం
ఎ) UCS ను CS తో జతపరచడం　బి) UCR ను CR తో జతపరచడం
సి) CS ను CS తో జతపరచడం　డి) CR ను CR తో జతపరచడం

22. మాటలు, వాక్యాలు వంటి వాటిని నేర్చుకోవడం

ఎ) అశాబ్దిక అభ్యసనం బి) నిగూఢ అభ్యసనం

సి) శాబ్దిక అభ్యసనం డి) వైఖరి అభ్యసనం

23. జంతువులలో స్మృతిని తెలుసుకోవడానికి ఉపయోగించే పరికరం

ఎ) టాచిస్టో స్కోప్ బి) స్మృతి పేటిక సి) స్నెలెన్ చార్ట్ డి) విలంబిత ప్రతి చర్య పరికరం

24. రాహుల్ 'ఎ' కృత్యం నేర్చుకున్న తర్వాత 'బి' కృత్యం నేర్చుకున్నాడు. 'బి' కృత్యాన్ని పునఃస్మరించడంలో కృత్యం 'ఎ' ఆటంక పర్చిన దానిని

ఎ) దమనం బి) తిరోగమన అవరోధం సి) పురోగమన అవరోధం డి) ప్రతిగమనం

25. కౌశాలాల సంపాదన దీని పై తప్పక ఆధారపడి ఉంటుంది.

ఎ) శిక్ష బి) పరిపక్వత సి) అభ్యాసం డి) అభ్యసనం

26. పెరుగుదలకు, తరుగుదలకు, దోహదపడని బదిలీని ఏ బదలాయింపు అంటారు.

ఎ) రుణాత్మక బి) శూన్య సి) ద్విపార్శ్వ డి) ధనాత్మక

27. దురలవాట్లను తగ్గించుకోవడానికి ఏ సూత్రాలను ఉపయోగించవచ్చు

ఎ) విచక్షణ బి) సామాన్యీకరణం సి) విరమణ డి) ఉన్నత క్రమనిబంధనం

28. సమయ పాలన గుర్తించిన విద్యార్థి తాను చేసే ప్రతీ పని, కచ్చితమైన సమయానికి చేసేందుకు సిద్ధపడడం ఏ సిద్ధాంతం

ఎ) ఆదర్శాల సిద్ధాంతం బి) సామాన్యీకరణ సిద్ధాంతం

సి) సమగ్రాకృతి సిద్ధాంతం డి) సమరూప మూలకాల సిద్ధాంతం

29. ధీరజ్ అనే విద్యార్థి రెండు చేతులతో బొమ్మలు గీయడం అనే కౌశలాన్ని కలిగి ఉన్నాడు. అతనిలో కలిగి ఉన్న బదలాయింపు

ఎ) అనుకూల బి) శూన్య సి) ప్రతికూల డి) ద్విపార్శ్వ

30. జతపర్చడం, తప్పొప్పులు, బహుళైచ్ఛిక ప్రశ్నలు స్మృతిలో ఏ రకానికి చెందినవి

ఎ) పునరభ్యసనం బి) పునఃస్మరణ

సి) గుర్తింపు డి) సూక్ష్మీకృత సంకేతాల స్మృతి

**జవాబులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) డి | 2) ఎ | 3) బి | 4) డి | 5) సి | 6) బి | 7) డి | 8) సి | 9) సి | 10) సి |
| 11) బి | 12) డి | 13) డి | 14) డి | 15) సి | 16) బి | 17) సి | 18) బి | 19) బి | 20) బి |
| 21) ఎ | 22) సి | 23) డి | 24) బి | 25) సి | 26) బి | 27) సి | 28) ఎ | 29) డి | 30) సి |

SAKSHI